


ఆధ్యాత్మిక జీవన కాంతులతో తాము మనుగడను సాగిస్తూ, తమ ఆదర్శనీయ
జీవితము ద్వారా అనంత కృపానిధి అయిన భగవానుని ఉనికిని జ్ఞప్తికి తెస్తారు.
ప్రేమను పంచుతారు, వారికంటూ ఏదీ ఉంచుకోరు. - వారే సద్గురువు

**May Sadguru's consciousness ever permeate us**

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్‌కీ జై!
సద్గురు శ్రీ సాయినాథుని శరద్బాబూజీకీ జై!!

# గురుకృప

అనుగ్రహవాహినిలో 7 వసంతాలు



## జన్మదిన సంచిక

గురోవినతిమీ కరీ హృదయ మందిరీ యా బసా! సమస్త జగ్‌హే గురు
స్వరూప చీ రసో మానసా! కరో సతత సత్కృతీ మతిహిదే జగత్పావనా

సద్గురు స్మరణం - మన జీవితాలు శోభప్రదం



## సాయివంటి దైవంబు లేడోయి.... లేడోయి....

ప్రజలందరి నోట సాయినామం పలకాలి!
సర్వత్రా సాయిరూపం రంజిల్లాలి!
ముజ్జగాలు సాయి మహిమతో ముప్పిరిగొనాలి!
సాయిపద రవళులు మన హృదయకుహరంలోని నిశ్శబ్ద నిశీథిలో
ప్రతిధ్వనించాలి! ప్రణవనాద వీచికల్లా సాయిజ్ఞాన సౌరభాలు
సర్వత్రా వ్యాపించాలి! ఆ సుజ్ఞాన సౌరభాల ఆస్వాదనలో
మన మనసులు మత్తెక్కాలి!
సాయి ప్రేమామృతధారలు అంతటా నిరంతరం వర్షించాలి!
ఆ ప్రేమామృతధారలలో తడుస్తూ, ఆ జ్ఞానసౌరభాల మత్తులో
ఆనందంగా నర్తిస్తూ, 'సాయివంటి దైవంబు లేడోయి లేడోయి!' అని
అందరూ ఏక కంఠంతో గానం చేయాలి!
అదే నా ఆశ, ఆశయం, ఆకాంక్ష! అదొక మధుర స్వప్నం.
ఆ స్వప్న సాఫల్యం కోసం శ్రీ సాయినాధుని అనన్యప్రేమతో ఆర్ద్రతతో
ప్రార్థించటమే మనం చేయగలిగింది, చేయవలసింది.

--- శ్రీ బాబూజీ

## ఈ సంచికలో


1. సాయివంటి దైవంబు లేడోయి! లేడోయి! — శ్రీ బాబూజీ .............. 2
2. ఉన్నమాట - అనుకున్న మాట — గురుకృప .............. 3
3. అడిగింది పుష్పం - ఇచ్చింది అనుగ్రహగుచ్ఛం — చంద్రశేఖర్ .............. 6
4. నన్ను మనిషిగా మార్చినావు... — మోహనరావు .............. 8
5. అసాధ్యమన్నది లేదు — రవీంద్రనాధ్ .............. 10
6. సాధన సత్సంగం — కుమార్ .............. 11
7. రసస్పందన — గురుకృప .............. 13
8. ఏడువత్సరాలు - ఏమిటి లక్ష్యం — గురుబంధువులు .............. 17
9. చిరునీడల చిరునామాలు — గురుకృప .............. 18




సద్గురూ - మీరే మా జీవము, ప్రాణము



## చిరునీడల చిరునామాలు

## SAIBABA SATSANG KENDRAS
### HYDERABAD & SECUNDERABAD

**Nampally Exhibition Grounds**
Saibaba Satsang Kendram
Nampally, Hyderabad
(**Time :**Thursday 7PM to 8.30PM
and Mon.Tue. Wed. Sat 7PM to 8.30PM)
Contact person : **Padma garu**
Phones : 27642590, 98492 78547

**Himayath Nagar**
Saibaba Satsang Kendram
Flat No. 103, Anasuya Apartments,
Street No.8, Himayath Nagar,
Hyderabad – 500 029.
(**Time :**Friday 7PM to 8.30PM)
Contact person : **Narayana Rao garu**
Ph : 27662674

**Siddardh Nagar**
Saibaba Satsang Kendram
Plot No. G, Pallavi Apartments.
H.No.8-3-169/113, New vengalarao nagar,
New Abhaya Anjaneya Swamy Temple,
Hyderabad – 500 038.
(**Time :**Saturday 7PM to 8.30PM)
Contact person : **Murali garu**
Ph :040-23704222

**KPHB Colony**
Saibaba Satsang Kendram
MIG 64, KPHB Colony,
Hyderabad – 500 072.
(**Time :**Tuesday 7PM to 8.30PM)
Contact person : **Aruna garu**
Ph :040-23058872

**Musheerabad**
Saibaba Satsang Kendram
1-5-535, Ist Floor,
Bakaram, Musheerabad,
Hyderabad – 500 020.
(**Time :**Wednesday 7PM to 8.30PM)
Contact person : **Padma garu**
Ph :040-27642590

**SR Nagar**
Saibaba Satsang Kendram
H.No.151 C,
Near B.K.Guda Park,
SR Nagar,
Hyderabad – 500 038.
(**Time :**Monday 7PM to 8.30PM)
Contact person : **Bhagya Lakshmi garu**
Ph :040-55166642

**Musheerabad**
Saibaba Satsang Kendram
(Youth Satsang)
Blue Birds High School,
Gangaputhra Colony,
Parsigutta, Musheerabad,
Hyderabad – 500 020.
(**Time :**Sunday Morning 8 to 11AM)
Contact person : **Rama Krishna garu**
Phone : 9885314129
Contact person : **Mallik garu**
Phone : 98495 76289

**Chaitanyapuri**
Saibaba Satsang Kendram
Flat No. 105, Dream Home,
Prabhat Towers, Prabhat Nagar,
Chaitanyapuri,
Hyderabad.
(**Time :** Wednesday : 7-30 pm to 8-45 pm
Contact person : **Dr. Raja Sekhar**
Phone : 24143925

**Kothapet**
Saibaba Satsang Kendram
Near Ashta Lakshmi Temple,
Mohan Nagar, Kothapet,
Hyderabad.
(**Time : Tuesday** 7-00 pm to 8-30 pm)
Contact Person : **Mr. Subba Reddy**
Phone :





శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్‌కీ జై !
సద్గురు శ్రీ సాయినాథుని శరద్బాబూజీకీ జై !

# గురుకృప


సంపుటి : 8
సంచిక : 1

త్రైమాసిక పత్రిక
జనవరి 2005

**నిర్వహణ**
గురూజీ
ఆశీస్సులతో
గురుబంధువులు

**చిరునామా**
గురుకృప
22-1-50
గాంధీచౌక్
తెనాలి - 01

☎
08644
227194 (O)
231808 (R)

**ముద్రణ**
రామకృష్ణ ప్రింటర్స్
విశాఖపట్నం
ఫోన్స్ : 2798072,
2740222


## హృదయంతర్వర్తి

"హృదయకుహరంలో ఆసీనులైనవారును, సదా పరమానందమును నొసగువారును, ఉచ్ఛస్థితికే ఉన్నతమైనవారును అయిన ఆ సద్గురువును సదా ధ్యానించవలెను" గురుగీతలోని గురుబోధామృతమిది. గురువు, సద్గురువు, ఆదిగురువు,.. మనందరికీ **శ్రీ బాబూజీ.** స్వర్ణోత్సవ వేడుకకు శిరిడీ చేరిన గురుబంధువులంతా అనుగ్రహపు జడివానలో పులకరించి ఆ తలపుల పలవరింత నుంచి ఇంకా తేరుకోలేదు. సద్గురు సన్నిధానంలో లభించిన ఆస్వాదనల గుబాళింపులో కాలం ఇట్టే గడిచిపోయింది. ఆస్వాదించిన ఒక గురుబంధువు మరొకరితో అన్నారు మనమెంత అదృష్టవంతులమో కదండీ! అని, వెంటనే అతను 'అదృష్టవంతులం' కాదు, 'అనుగ్రహవంతులం' అని అన్నారు. ముచ్చటేసింది ఈ మాట విని. సద్గురు అనుగ్రహం –నిజమే!

కోర్కెలతో వచ్చిన వారికి–కొంగుబంగారమై, సద్గురు సన్నిధానాన్ని ఆస్వాదించాలి, సాయి ఊసులో, సాయి ధ్యానలో గడపాలి, సద్గురువును(సత్యాన్ని) తెలుసుకోవాలని తపించిన హృదయాలకు – తన్మయత్వాన్ని ప్రసాదించి, సద్గురు సన్నిధానంలో వారి జీవితాలను చరితార్థం చేసుకోవడానికి తమ కష్ట, సుఖాల పగ్గాలను ఆ సద్గురు మూర్తి చేతికందించి సద్గురు అనుగ్రహమనే అమృతాన్ని స్వీకరించి చిరంజీవులైన వారెందరో! ఇంతకు మించి మరొక ఉన్నతమైన స్థానం ఉందా? ఉత్కృష్టమైన గురుసన్నిధానంలో ప్రతివారు వారి పాత్రలను చక్కగా నిర్వర్తించేటందుకు ఆ సద్గురు మూర్తి చేసిన ఏర్పాట్లు ఈ జగత్తులోకి సద్గురు అనుగ్రహంతో అడుగిడిన చిన్నారులకు ఆ సద్గురుని అమృతహస్తాలతో అన్న ప్రాసన, జీవితంలో జ్ఞాన సముపార్జనకు నాందియైన అక్షరాభ్యాసం, గురుబంధువులంతా సాయి ఊసులో, సాయి ధ్యాసలో గడిపేటందుకు నామ సంకీర్తన, గురుపథంలో పయనించే యువత

ఉన్నమాట - అనుకున్నమాట







ఛాందస భావాలను ఎండగట్టేటందుకు రంగస్థలం, సద్గురుపథంలో పసికూనలే అయినా, సద్గురుపథాన్ని దర్శించి రాబోయే తరాలకు మార్గదర్శులు అయిన సాయిపథం పిల్లలు ఒక అమృత భాండాగారాన్ని దొర్లించారు కేవలం ఒక చిన్న పాటతో, దైవస్వరూపులైన వారి ఆటతో, కల్లా కపటమెరుగని వారి మాటలతో. 'శరత్‌బాబూజీ నామమే మాధ్యానము, మా ధ్యేయము అంటూ....' మనందరికీ గురుస్మరణకున్న ప్రాధాన్యతను మరొక్కసారి దర్శింపచేశారు.

**నామికన్న, నామమే మిన్న**


సారములోని సారము వంటి విషయాన్ని కేవలం ఒక చిన్నపాటతో చేతికందించారు సాయిపథం పిల్లలు. గురుస్మరణకు ఆ బిడ్డలిచ్చిన ప్రాధాన్యత అనిర్వచనీయమైన అనుభూతినిచ్చింది. వేద ఇతిహాసాలనుంచి ఉపనిషత్తుల వరకు, వీటిన్నంటికి సజీవ సాక్ష్యాలైన మహాత్ముల చరిత్రల ఏ పుట తరిచిచూసినా సద్గురువుకున్న ప్రాధాన్యత సాటిలేనిదని, ఆ నామానికున్న ప్రాధాన్యత మేటి అయినదని కళ్ళకు కట్టినట్లు దర్శనమిస్తాయనడంలో అతిశయోక్తి లేదేమో! వేదకాలముననే 'యస్య దేవే పరాభక్తి ర్యథాదేవే తథా గురౌ', అంటూ దేవుని వద్దకు మనము ఏ విషయమునకై వెళ్ళుదమో కడకు దానిని గురువే మన కొసగగలరు. పరాభక్తి మాత్రము మనకు గురువునందుండవలెను. దేవుని యందెట్టి భక్తి నుంచెదమో, అట్టి భక్తియే గురువు నందుంచవలెను, గురువు దొరకనప్పుడే దేవుని అవసరము. దైవభక్తికంటే గురుభక్తి గురుతరము, ప్రయోజనకారి. 'దేవుడు గురువుకంటే అధికుడని నేను చెప్పజాలను' అని వేదాంత దేశికుల మాట, అది గురుపథానికి చక్కని బాట. సిక్కుల ఆదిగురువైన గురునానక్ మాటల్లో "కడకు గురువు, సద్గురువు, ఆదిగురువు, సత్యగురువు ఎవరై ఉన్నారో ఆ గురుమూర్తి దైవమే, ఆ గురువే శబ్దోత్పత్తికి, పవిత్ర శక్తికి, అన్ని కారణములకు కారణభూతుడై ఉన్నాడు" (Finally guru, true guru, the adiguru, the sadguru is only the one god itself, the inner tutor of every heart and universal reason in every mind). మతం ఏదైనా గురువును తెలుసుకొనే మార్గమది – గురువు విలువ తెలుసుకుని మలుచుకోవాలి మది.

ఆధునిక భారతీయులకు తెలిసిన భక్తి వేదాంత ప్రభుపాదుల మాటల్లో సద్గురువును తెలుసుకొని పరవశిద్దాం. "సద్గురువును అత్యున్నత ప్రభువుగా కొలువవలె, ఎందుకనగా సద్గురువు దైవం యొక్క విశ్వసనీయ సేవకుడై ఉన్నాడు, (The SADGURU is to be honoured as much as the SUPREME LORD because he is the most confidential servitor of the lord). ఇది గురుపరంపరలో గురువు తనబిడ్డలకు చెప్పేమాట. తనను దైవంగా కాక దైవంయొక్క సేవకుడ్ని మాత్రమేనని.

'దైవాన్ని (సత్యాన్ని) తెలుసుకోవాలనే తపన తారాస్థాయికి చేరిన క్షణాన దైవమే సద్గురు రూపంలో అవతరిస్తుంది', (Bhagavan says that God takes the form of the guru to









help the devotees in the spiritual path. When the longing for god intensifies to the point of becoming intolerable, god compassionately manifests as the guru) అన్న భగవాన్ రమణుల వాక్కును సాయిపథం బిడ్డలు 'ఇలకు దిగితే సద్గురువే ఈ అవతారం' అంటూ కీర్తించిన తీరు అద్భుతం, అసమానం, అందరికీ ఆనందం. గురువు గూర్చి తలపోయని మహాత్ముడు లేడు, గురువుని కీర్తించని గ్రంథరాజము లేదు.

ఇంకొక సూఫీ మహాత్ముని మాటల్లో గమనిస్తే "సద్గురువు అంటే ఒక రూపానికో, శరీరానికో, కులానికో, మతానికో, విశ్వాసానికో పరిమితమైన వారు కాదు, కారణరహితమైన పవిత్రమైన ప్రేమకు సజీవరూపం గురువు. అట్టి ఆ సద్గురువు జీవితానికి సారమై, సత్యమై ఉన్నారు". ఇది సూఫీ సాంప్రదాయపు వాణి, సద్గురువు యొక్క ప్రేమను వర్ణించే చక్కని బాణీ. కబీరంటాడు 'సోదరా ! నేను నా మార్గాన్ని మరచిన క్షణాన, నాకు నా గురువు దర్శనమిచ్చాడు, సత్యపథాన్ని చూపాడు, మరుక్షణమే ఛాందస సాంప్రదాయాలకు చరమ గీతం పాడాను, గంటలు వాయించలేదు, పీఠంపై దేవుని ప్రతిష్ఠించలేదు, పుష్పాలతో పూజను సాగించలేదు, **హృదయమందిరాన సత్యపథాన్ని చూపిన గురునామాన్ని స్థిరంగా నిలిపాను**' ఛాందస భావాల చెత్తను తొలగించి, సత్యమార్గాన్ని చూపిన మన సద్గురుమూర్తి నామానికున్న విలువను ఇనుమడింప చేసే కబీరుని కావ్యాంజలి అది.

ఇక్కడకు చేరాక ఇక చేరవలసినదెక్కడికి, ఆలోచించనవసరం లేదు. ఇదే గమ్యస్థానం, గర్వించదగ్గ స్థానం. (It is a pathless path, in truth, there is nowhere to go) చేరింది గురుసన్నిధికి, సద్గురుసన్నిధికి – ఒక జీవనది ఒడ్డుకు, సద్గురు అనుగ్రహమనే జీవనదిలో మునకలేద్దాం, కేరింతలు కొడదాం, అనుగ్రహమృతాన్ని పానం చేద్దాం, ప్రేమతో సద్గురు నామామృత ఝరిని ప్రారంభించుదాం. **'ఇదే మన నూత్నవత్సరపు బాట, దారిలో తప్పక లభిస్తుంది అనుగ్రహరత్నముల మూట'**.

– గురుకృప

**"మనం విధి విధానాలకే ప్రాధాన్యతనిస్తున్నామా?**
**లేక పరవశంతో పఠిస్తున్నామా? అన్నది**
**మనకు మనమే చూచుకోవలసిన అంశం".**

**"సద్గురు భక్తుడు సర్వాన్ని తన గురువులోనే చూచుకోవాలి".**





## అడిగింది పుష్పం - ఇచ్చింది అనుగ్రహ గుచ్ఛం

మన జీవితాల్లో అనుక్షణం అగ్రాహ్యంగా (గ్రహించకుండా) దాగి ఉంది సద్గురు అనుగ్రహం. ఆలోచించనవసరం లేదు, ఆదుర్దా అసలేవద్దు, ఎందుకంటే 'అభయం' ఇప్పుడూ, ఎప్పుడూ ఉన్నదంతే! అందు సందేహంలేదు. మన ఆలోచనలకు మనమే పరిధిని పెట్టుకుంటాం. అయితే సద్గురు అనుగ్రహం! పరిధులకో, పరిమితులకో అందేది కాదని, అభయం అందేమార్గం మనకు తెలిసిందో, ఊహించిందో కానవసరం లేదన్న విషయాన్ని గురుదేవుల మాటల్లో – "మనకు ఏదైనా అవసరం కలిగినపుడు అందరి రూపాలలో నుంచి దానికి సహకారం లభిస్తుంది. అందుకే సాయిలీలలు ఎక్కడా ఆకాశం నుంచి వూడిపడే అద్భుతాలుగా జరగవు. మనచుట్టూ ఉన్న వ్యక్తుల ద్వారానే ఆయన యొక్క దయ, కరుణ, రక్షణ, అత్యంత సహజంగా అందుతుంది". సద్గురు అభయమే ఉంటే? అప్పుడైతే ఏమి? అపరిచితుడైతేనేమి మిషగా మారవలసిందే, ఆ నిమిషమే స్పందించ వలసిందే! **- గురుకృప**

పూజ్యగురుదేవుల పాదపద్మములకు నమస్కరిస్తూ, నా పేరు చంద్రశేఖర్, మా స్వస్థలం నెల్లూరు. గురుదేవుల ఆశీస్సులు నా జీవితపర్యంతం ఉండాలని కోరుకుంటూ మీ అందరితో నా అనుభవాన్ని పంచుకుంటాను, దీన్ని నేను చాలా గొప్పగా భావించాను. గురుదేవుల ఆశీస్సులతో, ఎటువంటి డొనేషన్ లేకుండా నేను ప్రత్యూష ఇంజనీరింగ్ కాలేజి లో MCA 6వ సెమిస్టర్ చదువుతున్నాను. పూజ్య గురుదేవుల అద్భుత అనుగ్రహంతో నాకు 80% మార్కులు, కాలేజీలో 3వ ర్యాంకు వచ్చాయి. ఇది నా 5వ సెమిస్టర్ చివరి పరిస్థితి. 5 నెలలు క్రితం నుంచి అంటే నవంబర్ 2003 నాటి నుంచి నేను నా ప్రాజక్టు వర్కు చేయడం కోసం ప్రయత్నించడం మొదలెట్టాను. మా అక్క శ్రీదేవి, నా సీనియర్లు ఎక్కడైనా పేరున్న కంపెనీలో Live Project సంపాదిస్తే అది రాబోయే కాలంలో మంచి అనుభవంగా ఉండి, ఉత్తేజాన్నిస్తుందని సూచించారు. మాకున్న ఆర్థిక ఇబ్బందులు, వాటికి తోడు, నేను చెన్నైలో చదవడం వల్ల మరల నేను ఖర్చు ఎక్కువగా ఉండే పట్టణాల్లో ఎక్కువకాలం ఉండే అవకాశం లేదు. నాకు తెలిసిన బంధువులు బెంగుళూరులో ఉన్నారు. వారికి, ఇంటర్నెట్ సహాయంతో ఇతర కంపెనీలకు కూడా నా బయోడేటాను పంపాను. బెంగుళూరు హనీవెల్ కంపెనీ నుంచి పిలుపు వచ్చినా, అది ముందురోజు మాత్రమే తెలియడం, నాకు జనరల్ ఆప్టిట్యూడ్‌లో అంత ప్రావీణ్యత లేకపోవడంతో వెళ్ళక, గురువుగారి వద్ద ఇలా చేసినందుకు బాధపడ్డాను. గురుదేవులు నన్ను అనుగ్రహించాలని ఇ–మెయిల్ కూడా ఇచ్చాను. ఒక వారం తర్వాత మా బావగారి స్నేహితుడైన నరసింహరావు గారిని కలిసాను. వాళ్ళ తమ్ముడు Wipro లో చేస్తాడని తెలుసు. ఆయన సహాయం చేస్తారని ఆశించకపోయినా, నాకు ప్రాజక్టునిప్పించమని అడిగాను. ఆయన ఆ క్షణానే Module leader గా పనిచేస్తున్న (వెంకటేష్) వాళ్ళ తమ్ముడికి ఫోన్ చేస్తే









ఆయన నా బయోడేటా పంపించమన్నారు. నాకు ఆయనతో ఎట్టి పరిచయము, సంబంధము లేదు. ఆ రోజు సాయంత్రం అలవాటుగానే గురుదేవుల మందిరానికి వెళ్ళాను. అక్కడ జరిగిన సంఘటన నాకు ఆశ్చర్యమనిపించింది, ఆ సంఘటన ఇప్పటికి నాకళ్ళ ముందు కదులాడుతుంది. నేను మన గురుబంధువొకర్ని గురువుగారి వద్ద ఉన్న ఒక పువ్వు అడిగాను, అతను ఏకంగా పూలగుత్తినిచ్చారు నాకు. నేను నాకు ఒక పుష్పం చాలన్నాను, ప్రత్యుత్తరంగా వారు "బాబా నీకు పూల గుత్తినివ్వాలని భావిస్తున్నారు, కానీ నువ్వు ఒక్కటే అడుగుతున్నావని" చెప్పారు. అదేరోజు నేను నా బయోడేటాను వెంకటేష్‌కు పంపాను. నా బయోడేటా Format మార్చడం గురించి ఒక వారం పాటు వెంకటేష్‌కు, నాకు సంభాషణ సాగుతూనే ఉంది. గురు అనుగ్రహంతో నాకు వచ్చిన మార్కులు (డిగ్రీ 93%, MCA 80%)ఆయనను సంతృప్తిపరిచాయి. నా ఈ మార్కులకు గురుఅనుగ్రహమే కారణం. వెంకటేష్, వాళ్ళ మేనేజర్‌తో మాట్లాడి, ఒక రోజు ఉదయం నాకు ఫోన్ చేసి ఆయనను బెంగుళూరు Wipro లో కలవమన్నారు. చాలా సంతోషంగా బెంగుళూరు చేరాను.

నాకు రాత పరీక్ష స్థానంలో ఏకంగా ఇంటర్వ్యూ జరిగింది. దాంతో నేను టెక్నికల్ ఇంటర్వ్యూలో పాసవ్వడం, 8 నెలలు వ్యవధి నాకు Wipro లో ప్రాజక్టు లభించడం చకచకా జరిగిపోయాయి. నాకు 6 నెలలు కాలమే ప్రాజెక్టు కావాల్సింది, కానీ గురువుగారు 8 నెలలకు ఇప్పించారు. డిశంబరు 1, 2003 న నేను Wipro లో చేరాను. ఇదీ నా అనుభవం, ఆశించలేదు, ఊహించలేదు కానీ కరుణించారు, అపరిచితులైన వెంకటేష్ అనే వ్యక్తి రూపంలో నా కలను సాకారం చేసారు. అప్పుడు నాకు గురుబంధువు మాటలు గుర్తొచ్చాయి, 'బాబా నీకు పూలగుత్తి నివ్వాలని భావిస్తున్నారు, కానీ నువ్వు ఒక్కటే అడుగుతున్నావు' అని. నేను కేవలం ప్రాజక్టు ఇప్పించమన్నాను. వారు ఏకంగా కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ రంగంలో అగ్రగామి అయిన Wipro లో ట్రెయినీ పోస్టునిచ్చారు.

ఇక్కడ నాకు ఎట్టి Salary ఇవ్వక పోయినా, బాబా, గురుదేవుల ఆశీస్సులతో నాకు స్థిరమైన ఉద్యోగం వచ్చి, ప్రధానోపాధ్యాయులు అయిన మా నాన్న గారికి చేదోడు వాదోడు గా ఉండే అవకాశాన్ని గురుదేవులు తప్పక ప్రసాదిస్తారన్న నమ్మకం, విశ్వాసం నాకున్నాయి.

హృదయ పూర్వకంగా గురుదేవులకు నా సాష్టాంగ నమస్కారాలు తెలియచేసుకుంటూ, సద్గురు అనుగ్రహం మా కుటుంబంపై, మనందరిపై ఉండాలని కోరుకుంటూ, సెలవు.

**- చంద్రశేఖర్**

**గురుబోధ యొక్క సారం గ్రహించి దాని ప్రకారం మన యోచనను, పనులను సంస్కరించుకొన్నప్పుడే మనం నిజంగా గురువును ఆశ్రయించినట్లు.**

అడిగింది పుష్పం - ఇచ్చింది అనుగ్రహగుచ్ఛం





## నన్ను మనిషిగా మార్చినావు ...... నా మనసున చేరినావు

'ఈ వయసులో సత్సంగమా?', "ఆయనను (మనిషిని) దైవంగా కొలవడమేమిటి?", 'వీళ్ళకు బాబా ఒక్కడే దైవమట!', 'వీళ్ళకు ఏదోపిచ్చి పట్టింది!', సద్గురు అనుగ్రహమనే అమృతపు రుచి తెలియని అమాయకుల మాటలు మనం వింటూనే ఉంటాం. ఇలాంటి పోకడలే కల్గిన బాలభాటే ఉదంతం మనకు చరిత్రలో చలించిపోయే సమాధానమిస్తుంది. బాబా యొక్క ఒక్క చర్యతో తన జీవితాన్ని సాయి చరణాల చెంత స్థిరం చేసుకొని, తన జీవితాన్ని సార్థకం చేసుకుంటాడు భాటే. సాయిచరిత్రను మనకు మరొక్కసారి సందర్శింప చేసే సమర్థ సద్గురు దేవులైన శ్రీబాబూజీ చరిత్రలో మరొక పేజీ – ఈ గురుబంధువుది. సాయిని తలచునట – సద్గురు బాబూజీకి దూరమట. సత్సంగం పట్ల శ్రద్ధలేదట– కడకు సద్గురు వాక్కు నిజమాయనట. మన ఇష్టా ఇష్టాలకు. కష్ట నష్టాలకు తావులేదిచట – ఋణాను బంధపు లెక్కలు ఆ కరుణామూర్తికెరుక. **- గురుకృప**

సద్గురు దేవులు శ్రీ సాయినాథుని శరత్‌బాబూజీ దివ్యపాద పద్మములకు నమస్కరిస్తూ, నేను పది సంవత్సరముల క్రితమే షిర్డి వెళ్ళి, సాయిబాబా అపారకృపకు నోచుకున్నాను. బాబా ప్రతి చిన్న విషయంలో తన మహిమను చూపి, కంటికి రెప్పలా కాపాడటం నాకు ఒకింత అహంకారము రావడానికి కారణమైనది. అది బాబా 'శక్తి' అనే విషయం మరచి, నా 'శక్తియుక్తులు' అటువంటివి అనే స్థాయికి దిగజారాను. (నేను ఎదిగాను అని అనుకునేవాణ్ని) ఐదు సంవత్సరముల క్రితమే ఇంటిలో గురువుగారి చిత్రపటము ఉంచి, మా సోదరులు సత్సంగం జరిపేవారు. నేను మాత్రం "గురువు" గారిని తలచేవాడినికాను. పైగా సత్సంగం మొదలు అయ్యే సమయానికి చాలా బిజీ అయి (ఊసుపోని కబుర్లు, వ్యర్థ ప్రసంగములతో) మిత్రులతో బజారుకి వెళ్ళేవాడిని. ఓ సారి సాయిప్రసాదు మాస్టారు గారు గురువుగారితో వాళ్ళ ఇంటిలో అందరు సత్సంగానికి వస్తారు, ఈ మోహన్ మాత్రం రాడు – ఎందుకు ? అని అడగగా 'పెళ్లి అయితే వస్తాడులే, సాయీ!' అన్నారు. అది నాకు పెళ్లి కాక ముందు చాలా నెలల క్రితం మాట. అయితే నేను మాత్రం "ఇక్కడ గురువుగారి అంచనా తప్పు" అయి, మావాళ్లు "గురువుగారి మాటలు వ్యర్థం అవుతాయి" అని తెలుసుకుంటారు అనుకున్నాను. అయితే తానొకటి తలచిన బాబా మరొకటి తలచును అన్న సామెతగా – నా పరిస్థితి (వివాహం తర్వాత) హృదయవిదారకం అయి– గురువు గారే దిక్కని తలచి – ఒక లెటర్ వ్రాసాను. లెటర్ చేరేలోగానే నేను గురువుగారి అపార కృపకు నోచుకొని – గురువు గారి అద్భుత లీలను నిజ అనుభవమునకు తెచ్చుకొని – బాబా కోరుకొనే భక్తులు ఎలా వుండాలో గురువుగారి ద్వారా ("ఏది బోధించను – నేర్చుకొనేలా చేస్తాను" – బాబూజీ)





సద్గురూ - మీరే మా జీవము, ప్రాణము



పరిపూర్ణ భక్తి బాబా పట్ల, గురువుగారి పట్ల ఎలా ప్రకటించాలో నేర్చుకున్నాను. ఓ గురువారం నా హృదయంలో గురువుగారి పట్ల హఠాత్తుగా వృద్ధి చెందిన ప్రేమ వల్ల – గురువు గారికి కృతజ్ఞత తెలియచేసే ఓ పాట నేను పాడుకున్నాను. దానికి అక్షర రూపం ఇచ్చి "శ్రీ సమర్థ సద్గురు శ్రీ సాయినాథుని శరత్ బాబూజీకి" నా కృతజ్ఞత మన "గురుకృప" ద్వారా తెలియచేసుకుంటున్నాను. (గురువుగారు నాకు తమ మహిమను చూపింది "ఉగాది" రోజున. నా నిజజీవితంలో క్రొత్త కాంతులు నింపి – జ్ఞాన జ్యోతులను వెలిగించినది మొన్నటి ఉగాదికి ఒక సంవత్సరం).

**గురువా ... ఓ గురువా ... గురువా శరత్ గురువా**
**ఎక్కడుంటిని ఇన్నినాళ్లు - ఏమి చేసితి ఇన్ని నాళ్లూ**
**అహంకారపు పొరలుకమ్మి -అంధకారపు బాట నడిచితి**
**నన్ను మించిన శక్తిలేదని ... నిన్ను మరపున వుంచితి ॥ గురువా॥**
**కన్ను మిన్ను కానరాక దుష్కర్మలెన్ని చేసినానో**
**కర్మఫలము అనుభవింప ... కష్టాల కడలిన పడితిని**
**బ్రతకలేక... చావలేక నాలో నేనే వగచితిని**
**దారి తెలియక... దిక్కుతోచక ... అదృష్టవశమున నిన్ను చేరితి ॥ గురువా॥**
**చెంత చేరిన చింత మాపి ... చిన్మయానంద పథం చూపి**
**చిత్తమున "శాంతి" నింపి - సాయిపథమును చూపినావు**
**సాయితత్వము ఎఱుక పరచి - మానవత్వం మేలుకొలిపి**
**నన్ను మనిషిగ మార్చినావు - నా మనస్సున చేరినావు**
**శ్రీ సాయి నీవై జ్ఞానజ్యోతువులు వెలిగించినావు గురువా ॥ ఓ గురువా॥**

**- బచ్చలి వెంకట మోహన్‌రావు, కందుకూరు.**

గురుబంధువులు తమ అనుభవాల్ని Internet ద్వారా పంపడానికి
**leelas@guruji.org** కి mail చేయగలరు.

మీ అనుభవాలు, పత్రికకు మీరిచ్చే సలహాలను సాదరంగా ఆహ్వానిస్తుంది "గురుకృప"
'గురుకృప' - 22-1-50, జి.వి.కాంప్లెక్స్, గాంధీచౌక్, తెనాలి - 522 201
'గురుకృప' - సాయి వరప్రాసాదం, సత్యనారాయణ వీధి, రామలింగేశ్వరపేట, తెనాలి - 522 201

ఇంటర్‌నెట్‌లో "గురుకృప" - Visit : **www.guruji.org**

నన్ను మనిషిగా మార్చినావు... నా మనసున చేరినావు





## అసాధ్యమన్నది లేదు - ఆదుర్దా అసలే లేదు

Sadguru is the master, who makes impossible possible, unattainable attainable -Babuji. అసాధ్యాలను సుసాధ్యంగా మార్చ గలిగింది సద్గురువే. వారొక గురుబంధువు. పేరు రవీంద్రనాథ్, పొరపాటు–'ఆనంద' నాథ్ అంటే బాగుంటుందేమో! వారెక్కడ ఉంటే అక్కడ నవ్వులే– పిల్లల్లో పిల్లలు, పెద్దల్లో పెద్దలు. సద్గురుదేవులైన బాబూజీ చెంతకు రాక పూర్వం తనకున్న ఇబ్బందుల్లో ఈ క్షణం ఏంజరుగుతుందో! రాబోయే రోజులు ఎలా గడుస్తాయో, అన్నట్లు అనునిత్యం ఒక తెలియని ఒత్తిడికి గురిఅవ్వడం వారికి నిత్య కార్యక్రమములాగా ఉండేది. ఇలా ఇబ్బందుల్లో ఉన్న వారిని ఆ సద్గురు 'మాయి' తన అనుగ్రహపు ఒడిన చేర్చుకొని, అవగాహనను, నిశ్చింతను ప్రసాదించిన తీరు ఎలా ఉంటుందంటే, వారితో ఎవరైనా 'ఇప్పుడే సముద్రం పొంగిందండి, మరొక పది నిమిషాల్లో మనల్ని ఆక్రమిస్తుంది !' అంటే 'ఆ! అంతే గదండీ! గురువుగారు ఉన్నారుగా, ఏర్పాటు జరుగుతుంది' ఇది ఆయన పోకడ. వారి ఇండస్ట్రీ పనైనా, వారి పనైనా, వారితో ఉన్న గురుబంధువులదైనా దేన్ని అసాధ్యంగా భావించరు, ఇబ్బందులు ఎదురైతే ఆదుర్దాపడరు. మనం కష్టంగా భావించే 'సద్గురు శిక్షణ' మన ఉన్నతి కొరకే, మన మానసిక పరిణితి కోసం, పరిమితమైన భావాలనుంచి బయటకు రావడం కోసం. అయితే ఈ శిక్షణ ద్వారా గురువు ఆశించేదేమిటి? The guru wants in return from us is passionate involvement in and unshakable commitment to our own growth. మన ఉద్ధరణ కోసం ప్రతి సందర్భంలోనూ పరిపూర్ణమైన శ్రద్ధను, మొక్కవోని విశ్వాసాన్ని మాత్రమే సద్గురువు ఆశిస్తారు. గురువు తన బిడ్డలకోసం తయారు చేసిన 'వాత్సల్య ప్రణాళిక' ఇది. - **గురుకృప**

నేను మొట్ట మొదటిసారి షిరిడికి బాబా దర్శనార్థమై 2001 గురుపౌర్ణమికి నా కుటుంబ సభ్యులతో వెళ్ళాను. వచ్చేటప్పుడు, సమాధి మందిరంలో వున్నటు వంటి బాబా ఫోటోను నా వ్యాపార స్థలంలో పూజించుటకు తెచ్చుకున్నాను. ఆ తరువాత గురువుగారి ఫోటోను కూడా పెట్టు కోవాలనే తలంపుతో శ్రీనివాసరావు గారితో సంప్రదించి, వారి దగ్గర వున్న ఫోటోలలో నాకు నచ్చిన గురువుగారి ఫోటోను నెగటివ్ ద్వారా షిరిడి నుండి తెచ్చుకొన్న బాబా ఫోటో సైజు ప్రింట్ వేయించాము. ఆ తరువాత శ్రీనివాసరావుగారిని అడిగాను, మా వ్యాపార స్థలంలో గురువుగారిని పెట్టుకొని పూజించడానికి రమ్మని, అయితే ఆ సమయంలో నారాయణరావు గారు విశాఖపట్నం వచ్చివున్నారు. వారి చేతుల మీదుగా గురువు గారిని పెట్టుకోవాలని నాకు సలహానిచ్చి, ఆవిధంగా శ్రీనివాసరావు గారు ఏర్పాటు చేశారు. నాకు చాలా సంతోషం కలిగింది. ఆరోజు రానే వచ్చింది. మా అన్నయ్య **M.S.Rao** గారు నారాయణరావు గారిని, వారి సహ ఉద్యోగస్తులను, వెంకట నారాయణగారిని, జనార్దన్‌గారిని, శ్రీనివాసరావు గారిని తోడ్కొని స్టీలుప్లాంటు సత్సంగానికి వెళ్తూ దారిలో నా ఇండస్ట్రీకి వచ్చారు.









నా ఆనందానికి అవధులులేవు. ఒళ్ళు గగుర్పొడుచుచున్నది, శ్రీ నారాయణరావుగారు స్వయంగా గురువు గారిని తీసుకొని బాబా నామం చెప్పుకుంటూ పూజా మందిరంలో బాబా ప్రక్కన ఉంచారు. తదుపరి నివేదన, హారతి ఇచ్చారు. వచ్చిన గురుబంధువులందరూ కూడ చాలా సంతోషించారు. ఆ రోజునుండి నా వ్యాపారంలో క్రమంగా విపరీతమైన మార్పు వచ్చి, వ్యాపారం అభివృద్ధి చెందినది. నేను చేసే వ్యాపారం పాలిథిన్ కవర్లు తయారు చేయడం. ముఖ్యంగా రొయ్యల ఎగుమతిదార్లకు ఇస్తాము. ఇవి తయారు చేయడానికి ఉపయోగించే ముడి సరుకు ఒక్కొక్కసారి అంత సులభంగా దొరకదు. బంగారం మార్కెట్టు వలె చాలా ఒడిదుడుకులు ఉంటాయి. విచిత్రమేమంటే ఎటువంటి క్లిష్ట పరిస్థితులలోనైనా సరే, ఎవరికి మెటిరియల్ వచ్చినా రాకపోయినా నాకు మాత్రం ఏదో ఒక విధంగా మెటిరీయల్ అందుతుంది. ఒక్కొక్కసారి నాకే చాలా ఆశ్చర్యం కలుగుతుంది, నా గురువు నన్ను వెన్నంటి నన్ను ఏవిధంగా అభివృద్ధి పథంలోనికి తీసుకువెళుచున్నారో గమనించుకుంటే నేను అనుభూతి పొందని క్షణం లేదు. ఒక సందర్భంలో ట్రాన్స్‌పోర్టు సమ్మె జరిగినప్పుడు, మెటిరీయల్ ఎట్టి పరిస్థితిల్లోను రావటానికి వీలులేని సందర్భంలో కూడా బయలుదేరిన లారీ మెటిరీయల్‌తో సరైన సమయానికి నాకు చేరటం, నేను లారీ డ్రైవరును ఆరాతీస్తే, చాలా విధాలుగా తప్పించుకు వచ్చానని చెప్పాడు. అప్పుడు నేను అనుకున్నది, ఇది తప్పని సరిగా బాబా పంపిన లారీ అయివుంటుదని. నేను ఆతురతతో లారీ ముందు భాగం వెళ్ళి చూద్దును గదా, బాబా ఫోటో వున్నది. అప్పుడు మరొక్కసారి గురువు యొక్క అనుగ్రహం అర్థంఅయింది. బాబా మెటిరీయల్‌తో పాటు వచ్చి, గమ్యం చేర్చారని నేను పట్టలేని ఆనందం పొందాను. వెంటనే బాబా, గురువుగార్లకి కృతజ్ఞతలు చెప్పుకొన్నాను. ఇదంతా గురుమహిమ తప్ప వేరొకటి కాదు. నన్నుగమ్యం చేర్చేది నా గురువే!

**- ఎమ్. రవీంద్రనాథ్, మాధవధార, విశాఖపట్నం.**

## సాధన సత్సంగం - స్వానుభవం స్థిరత్వం

మనందరిని నిత్యసాధకులను చేసిన పూజ్య గురుదేవుల పాదాల చెంత ప్రణమిల్లుదాం. మన కష్టసుఖాలను, అవసరాలను, కోరికలను సవినయంగా ఆ సద్గురునాథుడైన సాయినాథునికి సమర్పించేందుకు, సాయి ప్రేమామృత ధారలలో తడిసిన గురుబంధువులతో గడిపేటందుకు 'సత్సంగమనే' చల్లని తల్లి ఒడిని ప్రసాదించిన సద్గురు మూర్తికి సాష్టాంగ నమస్కారాలు తెలియచేసుకుందాం. 'ఆధ్యాత్మికత అంటే అన్నీ అయిపోయాక' (వయసు ఉడిగి పోయాక) అన్నతీరున ఉన్న భారతదేశంలో ఒక నూత్న ఒరవడిని సృష్టించిన కరుణామూర్తి బాటకు కట్టుబడి ఉందాం. 'ఈ వయసులో సత్సంగాలకా ?' అనే భావనలో ఉన్న ఒక యువకుడైన గురుబంధువు, తర్వాత అతను మిషగా అతని కుటుంబం, గురుదేవుల వద్దకు రావడం.

అసాధ్యమన్నది లేదు - ఆదుర్దా అసలే లేదు



తర్వాత అతని చేత గురుదేవులు చేయించిన 'సాధన – సత్సంగమే'. అతని బాధ్యతను నిర్వర్తించడం కోసంగా గురుదేవులు ఇచ్చిన అనుభవం స్థిరమైన ఉద్యోగం. ఇదే చరిత్రలో హేమడ్పంత్ విషయంలో కూడా జరిగింది. పదవీ విరమణ చేసిన హేమడ్పంత్‌కు వచ్చే పింఛను చాలదు కనుక అతనిని ఆదుకొమ్మని కోరతాడు అన్నాచించిణీకర్. **'ముందు వాడిని నా సేవతో తృప్తి చెందమను - తర్వాత ఉద్యోగం తప్పక లభిస్తుందంటారు'** బాబా. అనతి కాలంలోనే స్థిరపడతాడు హేమడ్పంత్. అవసరాలు ఆ సద్గురు మూర్తికి తెలుసు – ఆదుర్దా మనకేల ?

**- గురుకృప**

అందరికి నమస్కారం. నా పేరు N.V.L.Kumar, నాది తెనాలి. నేను ఇంటర్, డిగ్రీ కలిపి 5 సంవత్సరాలు కృష్ణామాస్టరుగారి దగ్గర చదివాను. నేను మాస్టారుగారి దగ్గర చదివేటప్పుడు మమ్మల్ని సత్సంగానికి రండి, రండి అనేవారు. కాని అప్పుడు మేము కుర్రవాళ్ళమగుటచే ఈ వయస్సులో సత్సంగం ఏమిటని వెళ్ళేవాళ్ళము కాదు. తరువాత ఒకరోజు గట్టిగా చెప్పారు. ఆయన మాట కాదనలేక సత్సంగానికి రావటం ప్రారంభించాము. క్రమేపి ఆదివారం మ. 3గం॥ అవుతుందంటే ఎక్కడ వున్నా సత్సంగానికి హాజరు అయ్యేవాళ్ళం. బాబా మాటల్లో "నా భక్తుడ్ని నేను ఎంచుకుంటాను". అన్నట్లు నేను బాబాకు దగ్గరయ్యాను.

కృష్ణా మాస్టరు గారితో పాటు నేను భజనలకు హాజరయ్యేవాడిని. నేను భజనలో మైక్‌ను పెట్టే వాడిని. "మైక్‌ను ఒక మిషగా పెట్టి నేను తప్పనిసరిగా భజనకు హాజరు అయ్యేటట్లు చేశారు" బాబా. అట్లా దాదాపు చాలా భజనలకు వెళ్ళే మహాభాగ్యం కలిగింది నాకు. అనతి కాలంలోనే మా కుటుంబ సభ్యులందరం బాబాకి దగ్గరయ్యాము. నా కోరిక ఏమిటంటే ఇంటికి పెద్ద కొడుకునైన నేను ఏదో ఒక గవర్నమెంటు ఉద్యోగంలో చేరి నాన్నగారికి ఆర్థికంగా సహాయం చేయాలని. నా కోరికను ప్రతిరోజు బాబాగార్కి, గురువుగార్కి చెప్పుకునే వాడిని. మొదటి సారిగా గురువుగారిని 1993 సం॥లో తెనాలిలో జరిగిన సాయి పూజోత్సవాలలో దర్శించుకున్నాను. గురువుగారి మాటల్లో "సత్సంగానికి వెళ్ళండి, బాబానే మన బాధలు కోరికలు తీరుస్తారు" అనే మాటల్లో అర్థం నాకు ఇప్పుడు అర్థమవుతుంది. నాకు ఎలక్ట్రిసిటీ బోర్డులో ఇంటర్వ్యూ జరిగి, 17-11-2003 తారీకున నేను టైపిస్టుగా గవర్నమెంటు ఉద్యోగంలో చేరాను. ఇది కేవలం బాబా, గురువు గారి అనుగ్రహం. ఎందుకంటే అందరికి తెలుసు ఈ రోజుల్లో గవర్నమెంటు ఉద్యోగం రావటం ఎంతకష్టమో. ఇది బాబా, గురువుగారి అనుగ్రహం కాక ఏమిటి. నాకు ఒక ప్రక్క ఆనందం, ఒక ప్రక్క బాధగా వున్నది. ఉద్యోగంలో చేరినందుకు ఆనందం, బాబా భజనలకు, సత్సంగాలకు దూరమవుతున్నందుకు బాధ. నేను ఎల్లప్పుడు బాబాకి, గురువుగారికి దగ్గరగా ఉండాలని కోరుకుంటున్నాను. నా స్నేహితులు కూడా అందరు త్వరలో మంచి స్థానాల్లో స్థిరపడాలని కోరుకుంటూ...

**- ఎన్.వి.ఎల్. కుమార్, తెనాలి**



సద్గురూ - మీరే మా జీవము, ప్రాణము




## రసస్పందన

అవ్యాజ ప్రేమసాగరం సద్గురు సన్నిధానం. ఆ చెంతన చేరిన ప్రతి జీవి సార్థకత నొందవలసిందే. కొందరు గురుకృపను గానం చేస్తారు, కొందరు పానం చేస్తారు, మరి కొందరు పొందిన కృపను పంచుతారు. share your experience (or) happiness by sharing it grows అన్న గురునానుడి కనుగుణంగా గురువుపై ప్రేమనుపెంచుకుంటారు వారి మాటల్లో , చేతల్లో., ఇది సద్గురు కృపా విశేషంలో మరొక మజిలీ, ఈ పంచిన గురుకృప మరెందరికో శాంతిధామం, గురుకృపా విశేషాన్ని రాబోయే తరాలకు దర్శింప చేసే క్రాంతిధామం. గురుస్థానమే జీవితానికి చివరి మజిలీ, అందునున్న గురుచంద్రుడే శాంతిని, తృప్తిని, నిశ్చింతను, సంతోషాన్ని, నమ్మకాన్ని అందించే పున్నమిజాబిలి. సద్గురువును చల్లని నీడనిచ్చే వృక్షంతో పోల్చవచ్చు – సదా చల్లని నీడనిస్తూ, అందరికీ ఆశ్రయ స్థానమై, ఎవరైతే అనన్యంగా, హృదయపూర్వకంగా ఆశ్రయిస్తారో వారు శాంతిని, పరిపూర్ణతను పొందగలరు (The guru may be compared to tree, which always point upwards & grant shade and shelter to all .... Who ever seeks refuge in him whole heartedly, will find peace & fulfilment). సత్యాన్ని తెలుసుకోవాలన్న తపనగలవారికి సద్గ్రంథాలు, దేవాలయాలు, సంతుపురుషుల దర్శనంవంటి సమిధలను (కట్టెలను) చూపగలవేమో కానీ సద్గురువనే హవిస్సు (తైలం), సద్గురుకృపా వీక్షణమనే అగ్ని లేకుండా జీవితమనే యజ్ఞం సాగదు. అందుకే సద్గురు దర్శనం గూర్చి పెద్దల వాక్కు ఇలా ఉంది.

**'ధన్యోస్మి సద్గురు పదాంబుజ దర్శనేన**<br>**పూతోస్మి సద్గురు పాదోదక సేచనేన**<br>**తీర్ణోస్మి సద్గురు సుబోధ వశాద్భవాబ్ధిం**<br>**బ్రహ్మాస్మి సద్గురు కృపా సమవీక్షణేన !!**

సద్గురు పదదర్శనమే జీవుని ధన్యుని చేస్తుందట. సద్గురు కృపావీక్షణం ప్రసరించిన జీవి సత్యాన్ని తెలుసుకుంటాడట. ఇట్టి సద్గురు కృపా వీక్షణానికై తహతహలాడి, సద్గురువనే చల్లని తల్లి ఒడి చేరిన క్షణాన స్పందించని బిడ్డ ఉండడు! ఆ స్పందనను సాఫల్యత నొందించు కొనువారు కొందరైతే, సాటి వారికి పంచేవారు కొందరు. అట్టి వారిలో భగవాన్ రమణుల సన్నిధిని చేరి, గురువాత్సల్యపు గురుతులు అందరికీ పంచిన ధన్యజీవి శ్రీ సూరి నాగమ్మ గారు. 'కరుణయా దధతం వ్యవహారితం'– సద్గురువు మనపై ఉన్న వాత్సల్యము (కరుణ) తోనే మౌనము విడిచి మాటలాడునట. అట్టి కరుణాపూరితమైన ప్రతి మాట మన నడతకు చక్కని బాట, అట్టి సద్గురుసన్నిధానాన్ని, రమణుల బోధను మధురంగా, మనోహరంగా,






సరళంగా, అర్ధగంభీరంగా, నాగమ్మ గారు మిషగా గురురమణులు అందించిన రచనలు రమ్యము, రమణీయము.

జగమునకు సద్గురుతత్త్వమనే జవము, జీవమును పోసిన వారి రచనలకు, వారి అనన్య శరణాగతికి సద్గురు అనుగ్రహస్పందనే కారణమన్నది కమనీయంగా దర్శన మిస్తుంది వారి సాహిత్యంలో. 'కష్టాలే అంగట్లో లభిస్తుంటే నేను పోయి కొనుక్కుంటాను' (If sufferings were to be sold in the market I will go and buy) కష్టంలో దైవ స్మరణ జరుగుతూనే ఉంటుంది కనుక, ఆ స్మరణను విడవటం ఇష్టంలేని ఓ మహాత్ముని మాట ఇది. అలా నాగమ్మ గారి 12వ ఏటనే వైధవ్యం కల్గి మూడు సంవత్సరాలు ఒకే గదిలో ఉండి అస్వస్థులవుతారు. ఆమెకున్న సద్గ్రంధపఠనమనే అభిలాష పోతన భాగవతంలోని తృతీయ స్కంధంలో కపిల మహాముని, తల్లియైన దేవహూతికి తత్త్వబోధ చేసే ఘట్టం పట్ల ఆకర్షణను కలిగిస్తుంది. ఆ మునివలె తత్త్వబోధ చేసే సద్గురువు లేరన్న చింతతో కన్నీరు కార్చి సొమ్మసిల్లి నిద్రపోతారు. నిద్రలో ఒక సిద్ధ పురుషుడు దక్షిణాభిముఖంగా పద్మాసనస్థుడై అభయహస్తంతో దర్శనమిస్తారు. ఆ మహాత్ముని చుట్టూ అలౌకిక తేజస్సు ఆవరించి, ఆ మూర్తిని చూడగానే శరీరం గగుర్పొడిచి లేచి చూసేసరికి ఆ మూర్తి (దృశ్యం) అదృశ్యమవుతుంది. ఆమె స్వప్నంలో దర్శించినట్టి మహత్ముని వంటి సద్గురువును ప్రసాదించమని సర్వేశ్వరుని ఎప్పుడూ ప్రార్ధిస్తుండేవారట. సద్గ్రంధపఠనం, మహత్ముల గూర్చి తెలుసుకోవడం ఎన్ని జరుగుతున్నా స్వప్నమున గాంచిన సద్గురువు లభించడం దుష్కరమైంది వారికి. వారి మాటల్లోనే – 'మా అన్నలు నేనడిగిన గ్రంథాలన్ని ఆదరంతో తెచ్చేవారు. అన్నీ చదివే దాన్ని. ఎన్ని చదివినా, ఎంత సాధన చేసినా శాంతి కుదరలేదు' ఇదే మనం నమ్ముకున్న సాధనలకు(ఉపకరణాలకు) – మనలను కాచే సద్గురు అనుగ్రహానికి ఉన్న బేధం.

సర్వజీవ స్వరూపుడైన భగవంతుని సేవించుటకై జీవసేవను దైవసేవగా భావించారు నాగమ్మగారు. ఎందరికో సేవ చేశారు, అయినా ఏదో వ్యధ, ఏదో తెలియని వెలితి, అసంతృప్తి. తరించుటకై దర్శించని క్షేత్రం లేదు, ఆలోచించని మార్గం లేదు. **పరిపూర్ణమైన ప్రేమ, అవ్యాజమైన వాత్సల్యం భువిపై రూపుదాలిస్తే అది సద్గురువు.** అట్టి సద్గురుమూర్తి అయిన భగవాన్ తన బిడ్డ కోసం ఎదురు చూస్తుంటారు. నాగమ్మగారికి చిన్నన్న రూపంలో కబురొస్తుంది–భగవాన్‌ను దర్శించమని, తోడు లేదంటే భగవంతుడే తోడని తిరుగు టపా.

నాగమ్మగారనే పిచ్చుక కాలికి వారి చిన్నన్న అనేదారం కట్టి వారి వద్దకు లాక్కొంటారు గురు రమణులు. భగవాన్ మొదటి దర్శనం గూర్చి వారి మాటల్లోనే – 'నా చేతుల్లో పళ్ళూ వగైరా ఏమీలేవు. పెట్టెలోనూ, బుట్టలోనూ ఏమీలేవు. మనస్సులో మాత్రం ఏమున్నది? ఏమీలేదు'. తల మాత్రమే ఉంది, తలపులు లేవు, 'పది నిమిషాలు గడిచిన వెనుక తలఎత్తాను.







భగవాన్ నా వంక తేరిపార చూస్తున్నారు. అతి శీతలమైన ఆ దృష్టివల్ల నా మనస్తాపం చల్లారినట్లయింది. ఆ తేజోమయ దృగ్జాలాన్ని ఎదుర్కొన లేక వెంటనే నాతల వ్రాలిపోయింది' – ఇది భగవాన్ మొదటి చూపు గూర్చి నాగమ్మ గారి భావపదజాలం.

గురుసన్నిధానంలో కాలగతి తెలియదన్నది మనందరి స్వానుభవం కదా! నాగమ్మగారు ఎట్టి మాట, మంతనము లేకనే భగవాన్ సన్నిధిలో పది రోజులు గడుపుతారు. ప్రపంచంలో సద్గురువు యొక్క పవిత్రసన్నిధి వినా మరేది మనకు శాంతిని కలిగించలేదు. (For a human being, a guru's place is pre-eminent). గురుసన్నిధానంలో కాలగతి స్ఫురణకు రాకపోయినా, **గురుమహిమ యొక్క అనుగ్రహపు గురుతులకు మరపు రాదన్నది సత్యం. గురు అనుగ్రహదాసులైన వారికి హృదయం తప్పక స్పందిస్తుందనేది నిత్యసత్యం.** స్పందనకు సంబంధించిన సత్యం స్వానుభవంలో– "పదిరోజులు గడిచినవి శ్రీవారితో నాకు మాటలేదు, మంతనములేదు, కాని సూదంటు రాయివలె మనస్సు వారి వైపుకు లాగబడుతున్నట్లు అనుభవానికి వచ్చుటయే గాక ఆ రూపం నా హృదయంలో అచ్చుగుద్దినట్లు నిలిచిపోయింది. క్రమేణ స్వప్నగత సిద్ధపురుషలక్షణాలన్నీ భగవానుని యందు పొడగట్టుటయే కాక, వాసిష్ఠాది వేదాంత గ్రంథాలలో చెప్పబడిన జీవన్ముక్త లక్షణాలన్నీ శ్రీవారి చర్యలలో గోచరింపసాగినవి".

బిడ్డపై తల్లికి ప్రేమ కల్గడం సహజమైతే, గురుసన్నిధానాన హృదయస్పందన కల్గడం అతి సహజం. అట్టి స్పందనకు సాఫల్యతనొందించు కొనుట సత్సంప్రదాయం. ఆ సాఫల్యతకు, సద్గురు పథానికి సరియైన బాటను చూపే భావాంజలి నాగమ్మ గారి అనుభవ పంక్తుల్లో "ఆశ్రమ కార్యములన్నిటికీ తామే ఆశ్రయ భూతులయ్యు, వేటికి అంటక, తామరాకుపై నున్న నీటి బిందువు వలె విరాజిల్లుతూ ఉన్న ఆ జ్ఞాన భాస్కరుని చూడగా, చూడగా నా అజ్ఞానాంధకారాన్ని పటాపంచలు చేయగల శ్రీగురుడితడే నన్న ధృఢ నిశ్చయం కల్గి శరణాగతి చెందుట సంప్రదాయసిద్ధమని తోచింది!."

హృదయస్పందన నొసగిన సాన్నిధ్యమే తనను తరింపచేయు సన్నిధి అని ఎరిగిన నాగమ్మగారు మన బొంట్లకు చెప్పు అమృత వాక్కులు– "ముందు మనం అనన్యచింతనతో సేవిస్తే కదా వెనుక వారు మన యోగక్షేమాలు నెత్తిన వేసుకోవడం? అందువలన అనన్యచింతనతో శ్రీ గురుసన్నిధిని సేవ చేద్దామని తోచింది".

ఈ మాటలు, పదాలు, పద్యాలు, భావాలు సద్గురు సన్నిధిని ఎంతని, ఎంతని వర్ణిస్తే కలుగుతుంది సంతృప్తి, "కింవచనీయం గురుమహిమ, కిమవచనీయం గురుమహిమ"... .... కబీరంతటి వారే భూమిని లేఖినిగా చేసుకొని, సముద్రాన్ని సిరాగా చేసుకున్నా గురుమహిమ గూర్చి లిఖించటం సాధ్యం కాదంటుంటే. అత్యంత ఆనందం లభించే సంఘటన సద్గురు



రసస్పందన

దర్శనం, సన్నిధానమయితే, దుఃఖమైనది అట్టి సన్నిధానాన్ని అర క్షణమైన విడవడం. కానీ 'కరచరణాదులతో కర్మలనాచరిస్తూ సదా సద్గురువును స్మరించుకొమ్మని' కదా మహాత్ముల వాణి. ఆ కారణంగానే వారి సోదరులికిచ్చిన మాట కోసం కొంతకాలం సద్గురు సన్నిధానానికి దూరమవ్వాల్సి వస్తుంది నాగమ్మగారు. అమ్మ ఒడిని విడవడం ఎంతకష్టమో నాగమ్మగారి నిజవాక్కులో "తమ సన్నిధి విడిచి వెళ్ళుటకు మనస్సొప్పకున్నా మా వాళ్ళతో అన్నమాట నిలుపుకోవాలని బయలుదేరుతున్నాను. త్వరలో తిరిగి వచ్చుటకు గ్రహింపవేడెదను" – సరేనని రమణుల సమాధానం. "భగవాన్ అల్పాహారం ముగించుకొని, కొండకు వెళ్ళివచ్చి హాల్లో ప్రశాంతంగా కూర్చున్నారు. సామానంతా బండిలోనే ఉంచి భగవాన్ వద్దకు వచ్చి నమస్కరించి లేచి చేతులు నలుపుకుంటూ నిలిచాను, భగవాన్ తేరిపారా చూసారు. ఆహా ! ఎంత చల్లని చూపో–ఆపాదమస్తకం శీతలమైనది నాకు." "పోయివస్తాననేందుకు మాట పెగలక తలవూపాను. నా అవస్థ గ్రహించి "ఊ – ఊ" అంటూ సెలవు చిహ్నంగా తల వూపారు భగవాన్. కాళ్ళు కదపగానే కళ్ళవెంట నీరు బొటబొట కారింది."

అనుగ్రహమనే అమ్మపాలను త్రాగడానికి అలవాటుపడ్డ బిడ్డకు అత్యంత కష్టం ఆ సన్నిధిని విడవడం. బాబా చరిత్రలో మనకు దర్శనమిస్తూ ఏకనాథుడు బోధించే గురుసాన్నిధ్యపు గుహ్యమైన అభంగాన్ని అవధరించి, ఆ అభంగానికి అర్థాన్ని బోధించే నాగమ్మ గారి అనుభవాన్ని గమనంలో ఉంచుకునే ప్రయత్నం చేద్దాం.

**గురుకృపాంజన పాయే మేరే భాయీ**
**రామబినా కచు మానతా నాహి**
**అందర్ రామా, బాహిర్ రామా**
**జహ దేఖే వహ రామ హి రామా**
**జాగత్ రామా, సోవత్ రామా**
**సప్న మే దేఖే సీతారామా**
**ఏక జనార్ధనా అనుభవనీకా**
**జహ దేఖేవహా రామసరికా. !**

గురుకృప అనే అంజనము లభించిన వెంటనే సృష్టిలో ఎచ్చట చూసినా దైవమే దర్శనమిచ్చింది. ఆంతర్యంలో, బాహ్యంలో, మేల్కొని ఉన్నా, నిద్రించినా, నడిచినా, కలకన్నా దైవమే దర్శనమిచ్చింది. ఇది ఏకనాథుని దివ్యబోధ. ఇక అవధరిద్దాం నాగమ్మ గారి గాథ. "బండి ఆశ్రమం గేటు దాటగానే, గేటుకు వందనం చేసి కళ్ళనీళ్ళు తుడుచుకొని అటు ఇటు పరిశీలించి చూశాను. ఎటు చూచినా భగవానుని దివ్యతేజోమయ విగ్రహమే ప్రత్యక్షమైంది. కళ్ళు మూసుకున్నాను అప్పుడూ భగవాన్ కనిపించారు. బండి అరుణాచల ఆలయ సామీప్యానికి





వచ్చింది తలయెత్తి గోపురం వంక చూచాను అక్కడా భగవాన్ గోచరించారు", "రైలు కదిలింది. క్రమంగా దేవాలయ గోపురాలూ, అరుణగిరి శిఖరం అన్నీ అదృశ్యమైనవి భగవానుని మూర్తి మాత్రం నా దృష్టి ఎటు త్రిప్పితే అటే గోచరమౌతున్నది". (చూపుతాకిన చోట చొక్కముగ నీవే) "కిటికీనుంచి దృష్టి మరలించి పెట్టె నలువైపులా చూచాను–అంతటా భగవానుడే". "రైలుతో పాటు నా దృష్టి, నా దృష్టితో పాటు రమణుని రమణీయమూర్తి ఎడబాటు లేకుండా పయనించినవి".

"నా హృదయ ఫలకంలో భగవానుని దివ్యతేజోమయ సుందర విగ్రహం ఎంత చక్కగా ప్రతిష్ఠించ బడినది. ఆహా! ఇది కదా **గురుకటాక్షం**. పులినోట కండవలే అయినానే అని నాలో నేననుకుంటూ కూర్చున్నాను. ఆస్థితిలో ఆకలి దప్పులు నన్ను బాధించలేదు". "**అంతా రమణమయం, ఈ జగమంతా రమణ మయం** అన్న మాటలు నా నోట అప్రయత్నంగా వెలువడినవి". "**శరీరం బంధువుల మధ్య మసలుతూ పనులన్నీ నిర్వహిస్తూ ఉన్నదే గాని మనస్సు మాత్రం శ్రీ రమణ చరణ సన్నిధినే బంధింపబడ్డది**".

ఆహా ! ఇదికదా సద్గురు సాన్నిధ్యపు అనుభవసారం, కథగా అనిపించిందా! కాదు కాదు, 'సద్గురు అనుగ్రహ' సామ్రాజ్యంలోని ఒక భక్తురాలి కమనీయ కావ్యం. కలం నుంచి వెలవడ్డదే కదా! అని భావించొద్దు. 'సద్గురు సాన్నిధ్యమనే' చల్లని పవనం, హృదయమనే మేఘాన్ని తాకంగా వర్షించిన నిత్యనూతన అనుగ్రహధార. ఆస్వాదించడం మొదలిడితే తరాతరాలు నిలుపుకొనే పంటను బళ్ళ కెత్తుకోవచ్చు. క్రోసుల దూరం పరుగెత్తనవసరం లేదు, సాయినాథుడు మనలను సమర్థ సద్గురువు చెంతకు చేర్చారు–ఆస్వాదిద్దాం, అనుభవిద్దాం, ఆనంద డోలికల్లో తేలియాడదాం. అనుగ్రహానికి అందరూ అర్హులే, ఆనందం మన జన్మహక్కు." అన్న గురు అభయం మనలో ఎరుకగా.

**- గురుకృప**

## ఏడు వత్సరాలు- ఏమిటి లక్ష్యం

సద్గురూ! మీ అనుగ్రహంతో ఏడు వసంతాలు 'గురుకృప'కు నిండాయి. మరొక్కసారి మీ చరణాల చెంత సాగిలపడి సాష్టాంగ నమస్కారాలు సమర్పించుకుంటున్నాం. మీ అనుగ్రహమే 'గురుకృప' పత్రికకు ఆలోచన, ఆసరా, అభయం... మీ రూపమైన గురు బంధువుల సహాయ సహకారాలు, సాలోచనే ఎందరో గురు బంధువులకు స్వాంతన చేకూర్చుతోంది. ప్రభూ! ***గురు బంధువుల జీవితాల్లో, జీవన గమనంలో మీరొసగిన స్పందనల సమాహారమే 'గురుకృప'.*** మా అందరి జీవితాల్లో పెనవేసుకుపోయిన మీ అపార కరుణ మమ్ములను తప్పక గమ్యం (గురువు) చేరుస్తుందన్నది మా విశ్వాసం.

ఏడు వత్సరాలు - ఏమిటి లక్ష్యం



# సద్గురూ - మీరే మా జీవము, ప్రాణము

సద్గురూ! మమ్ము మీ చెంత చేర్చుకొని, ఈ ఏడు వసంతాల్లో బుడి బుడి నడకలతో, బుజ్జాయి అడుగులతో సాయి 'మాయి' చెంతకు చేర్చారు. చింతలకు చరమగీతం పాడారు. 'సద్గురువును తెలుసుకో! లేకపోతే ఎందుకు వచ్చినట్లు, పిడకలు ఏరుకోవడానికా', 'సద్గురువుకు పగ్గాలప్పగించు', 'సద్గురువును నమ్ముకో! అదే నిజమైన సాధన', 'సద్గురువే తల్లీ-తండ్రి-సర్వస్వమూ' (సా.స.చ.-32-79). 'సత్యాన్ని తెలుసుకోవడానికి గురుకృప ఒక్కటే సాధనం' (సా.స.చ-32-91), 'సద్గురు మహిమను కీర్తిస్తూ, వారి గూర్చి వింటూ, సద్గురు నామాన్ని జపిస్తే పరమానందం లభిస్తుంది' (సా.స.చ.-41-3). 'ప్రయత్న పూర్వకంగా కూడా ప్రాప్తించనిది, గురుకృపతో మనకు అప్రయత్నంగా లభిస్తుంది'. అంటూ సాయి మాయి మాకు నడకతో పాటు నడవడికను కూడా నేర్పింది. ధన్యులం ప్రభూ! మేము చేయగలిగిన సాధనలపై, సాధ్యాసాధ్యాలపై మాకు నమ్మకం లేదు. కేవలం ***సద్గురు అనుగ్రహమే మా ఆనందమయ జీవితాలకు ఆలంబన, అది సుస్పష్టం.***

ఏడు వసంతాలు గడిచాక 'ఏమిటి మన లక్ష్యం'? అని మరొక్కసారి పునశ్చరణ చేసుకుందామన్న ఆలోచన కలిగింది. మీ అనుగ్రహంతో మీరు చూపిన బాటను విడువక, మీరు చెప్పిన మాటను మరువక, శ్రేయోదాయకమైన సద్గురు పథంలో సాటి వారిని కూడా తోడ్కొని, మీ బిడ్డలమైన మేము సద్భక్తులమయ్యే ప్రయత్నం చేస్తాం. సద్గురూ! మాలోని ప్రతీ భావానికి లక్ష్యం మీరే, మా బంధాలకు బాధ్యత మీరే! **మీరే మా జీవము, ప్రాణము! మీరే మా ఆధారము.** ***Sadguru, Really it is the relation which made all the difference. Undoubtedly, you are the essence of life.***

**- గురు బంధువులు**

## చిరునీడ - చిరునామా

***సత్సంగం - సద్గురు సన్నిధానాన్ని అలవోకగా అందించే దివ్యధామం, సంత పురుషుల పరోక్ష సన్నిధానంలో సద్గురు ప్రేమామృతాన్ని సేవించిన గురు బంధువులతో సహజీవనం.*** వీరంతా గురు 'బంధువుల'యింది బాహ్యంగా కన్పించే బంధాలతో కాదు, సద్గురువు యొక్క అవ్యాజ'ప్రేమానుబంధంతో'. వీరందరిది ఒకటే హృదయం-అందు హృదయ నివాసి **బాబూజీ.** అందరిదీ ఒకటే బాట-అది సాయిబాట. వీరందరిదీ ఒకటే పాట-అది 'సాయిబాబా'. అందరిదీ ఒకటే భావం-అది 'బాబూజీ'. అందరిదీ ఒకటే లక్ష్యం, గమ్యం, అది 'సాయిబాబా'. ***ఒకే బాటను, పాటను, లక్ష్యాన్ని కల్గిన వారంతా కలిసి సద్గురువుపై ప్రేమను వ్యక్తీకరించుకునేందుకు ఏర్పాటయిన వేదికలే ఈ సత్సంగాలు.*** 'అనుగ్రహానికి కొలువులు-అనుబంధాలకు నెలవులు'. 'అలవోకగా అనుగ్రహాన్నందించే ఆశ్రయ స్థానాలు సాయిపథ సత్సంగాలు-అందుకే ఈ చిరునీడల చిరునామాలు'.

**- గురుకృప**

